TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 355 | శుక్రవారం 1-08-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## న్యాయ సలహా తీసుకుంటాం

**10 మంది ఎమ్మెల్యేలకు ఇప్పటికే నోటీసులిచ్చాం**

**సమాధానం ఇవ్వడానికి కొంత సమయం కోరారు: స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

**హైదరాబాద్/రాజేంద్రనగర్, జూలై 31:** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై తాను ఇప్పుడే ఏమీ స్పందించలేనని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం ఇచ్చిన తీర్పు ప్రతిని స్వీకరించిన తర్వాత న్యాయ నిపుణుల సలహా తీసుకుంటామని చెప్పారు. వారి సలహా మేరకే తదుపరి చర్యలు ఉంటాయన్నారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి, కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోగా తుది నిర్ణయం తీసుకోవాలని శాసనసభ స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసింది.



గద్వాల పర్యటనకు వెళ్తూ జూరాల ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు.. కృష్ణా నదిలో నాణేలు వేసి నదీమతల్లికి మొక్కుకున్నారు

# కేంద్రం మెడలు వంచైనా 42శాతం సాధిస్తాం

**కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీ రిజర్వేషన్ల హామీని నిలబెట్టుకుంటాం**

**దేశానికి దశ, దిశ రాహులే: మహేశ్‌గౌడ్**

**స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆమోదించిన అభ్యర్థులకు మద్దతివ్వండి: మీనాక్షి**

**బీసీ రిజర్వేషన్ల పోరాటానికి బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రావాలి: శ్రీధర్‌బాబు**

**పరిగిలో జనహిత పాదయాత్ర ప్రారంభం**



**వికారాబాద్, జూలై 31**
కేంద్రం మెడలు వంచైనా బీసీలకు 42% రిజర్వేషన్లు సాధిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో పార్టీ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతామని స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కాంగ్రెస్ జనహిత పాదయాత్ర' కార్యక్రమానికి గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని రంగాపూర్‌లో ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగిలో నిర్వహించిన సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. "ప్రభుత్వంలో ఉన్నారు.. పాదయాత్ర ఎందుకు?" అని కొందరు అంటున్నారని.. ఉచిత బస్సు నుంచి రేషన్ కార్డుల వరకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని.. ప్రజలకు ఇంకా ఏం కావాలో తెలుసుకునేందుకు, వారి బాగోగులు తెలుసుకునేందుకు, వారికి వాస్తవాలు తెలియజేసి, మరింత చేరువయ్యేందుకు జనహిత పాదయాత్ర ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఎన్నో యాత్రలు, పాదయాత్రలు చేస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా భౌగోళికంగా, సామాజికంగా దేశంలోని వాస్తవ పరిస్థితులను రాహుల్ గాంధీ అర్థం చేసుకున్నారని చెప్పారు.

## భారత్, రష్యా.. మృత ఆర్థిక వ్యవస్థలు

**ఇరు దేశాలూ కలిసి మరింత దిగజార్చుకుంటాయి**

**అమెరికాకు భారత్ మిత్రదేశమే.. కానీ..వాణిజ్య విధానాలు సమస్యగా మారాయి**

**మరోసారి నోరుపారేసుకున్న ట్రంప్**



**వాషింగ్టన్, జూలై 31:**
భారత్, రష్యాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి నోరుపారేసుకున్నారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యాన్ని తప్పుపడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యాలవి చేవచచ్చిన ఆర్థిక వ్యవస్థ (డెడ్ ఎకానమీ)లుగా అభివర్ణించారు. ఇరుదేశాలూ కలిసి ఆర్థిక వ్యవస్థలను మరింత దిగజార్చుకుంటాయని వ్యాఖ్యానించారు. రష్యాతో భారీగా వాణిజ్య సంబంధాల నేపథ్యంలో భారత్‌పై 25శాతం సుంకాలతో పాటు జరిమానాలు విధిస్తున్నట్టుగా ప్రకటించిన ట్రంప్.. కొన్ని గంటల్లోనే ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దీనికి సంబంధించి ఆయన గురువారం తన సొంత సోషల్ మీడియా 'ట్రుత్'లో పోస్టు పెట్టారు. "రష్యాతో భారత్ ఎలాంటి సంబంధాలు కొనసాగిస్తున్నదో నాకు అనవసరం. ఆ దేశాలు వాళ్ల మృత ఆర్థిక వ్యవస్థలను మరింతగా దిగజార్చుకోవచ్చు. భారత్‌తో మేం చాలా తక్కువ వాణిజ్యం చేస్తున్నాం. ప్రపంచంలోనే అతిఎక్కువగా భారత్ టారిఫ్‌లు ఉన్నాయి.

## కబ్జా అయిన ఇరిగేషన్ భూములను.. స్వాధీనం చేసుకుంటాం

హైద్రాబాద్, జూలై 31



ఆక్రమణలకు గురైన నీటిపారుదల శాఖ భూములన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన స్వాధీనం చేసుకుంటామని ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. నీటిపారుదల శాఖ భూముల పరిరక్షణపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని గండిపేట, రాజేంద్రనగర్ మండలాల పరిధిలోని హిమాయత్‌సాగర్, కిస్మత్‌పుర, వాలంతరి, తెలంగాణ ఇంజనీరింగ్ రిసెర్చ్ ల్యాబొరేటరీ (టీజీఈఆర్ఎల్) లకు చెందిన 426.3 ఎకరాల స్థలాలు ఉండగా.. 131.31 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గుర్తించామన్నారు. ఐటీఐఆర్ ఆధీనంలోని 81.26 ఎకరాల స్థలంపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, మిగిలిన 50.13 ఎకరాలు కబ్జాకు గురైనట్టు వెల్లడించారు. ఈ భూములపై జిల్లా కోర్టులో 20 కేసులు, హైకోర్టులో మరో 2 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గాను నీటిపారుదల శాఖ, హైడ్రా, రెవెన్యూ శాఖలు ఆర్అండ్ఆర్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించామని చెప్పారు.

## విద్య,వైద్యానికి పెద్దపీట

**గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం: మంత్రి పొంగులేటి**

**ఖమ్మం జిల్లా కూసుమంచిలో జూనియర్ కళాశాల శంకుస్థాపన**



**కూసుమంచి, జూలై 31:** తమ ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి రూ.5.50 కోట్ల ఖర్చుతో నిర్మించ తలపెట్టిన జూనియర్ కళాశాల పనులకు శంకుస్థాపన చేశారు. పొంగులేటి స్వరాజ్యం, రామచంద్రయ్య ట్రస్టు ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యనభ్యసిస్తున్న 80 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ.. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. పిల్లల్లో నైపుణ్యం పెంపుదలకు స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగంలో వెనకబడిన పాలేరు నియోజకవర్గాన్ని విద్య పట్ల అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. గత 20 నెలల్లోనే రూ.470 కోట్లు మంజూరు చేశామని, వాటిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులం, రూ.208 కోట్లతో జేఎన్‌టీయూ కళాశాల, రూ.5.5 కోట్లతో జూనియర్ కళాశాల, తిరుమలాయపాలెంలో రూ.2.70కోట్లతో హాస్టల్ మంజూరు చేశామని ఆయన చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులున్నా పేదపిల్లలను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో కంప్యూటర్ ట్రైనింగ్ ట్యూటర్ల నియామకానికి రూ.3లక్షలు మంజూరు చేశారు. విద్యార్థినులు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే తమ ట్రస్టు ద్వారా సైకిళ్లు అందజేసి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతియేటా సైకిళు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన పొంగులేటి.. ఒక విద్యార్థిని వెనుక కూర్చోబెట్టుకుని సైకిల్ తొక్కి అందరినీ అలరించారు.

## 3 నెలల్లోగా తేల్చండి

**10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుపై నిర్ణయం తీసుకోండి**

**ఫిరాయింపులతో ప్రజాస్వామ్యానికి నష్టం**

**స్పీకర్ వ్యవస్థ సమర్థంగా అడ్డుకుంటోందా?**

**ఈ విషయాన్ని పార్లమెంటు సమీక్షించాలి**

**న్యాయసమీక్షకు లోబడే స్పీకర్ నిర్ణయాధికారం**

**అనర్హత పిటిషన్లు సమర్పించి ఏడు నెలలైనా.. స్పీకర్ నోటీసులివ్వకపోవటం ఏమిటి?**

**హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం డివిజన్ బెంచ్ తప్పిదం: సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ, జూలై 31:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సాధ్యమైనంత త్వరగా లేదా మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అనర్హత పిటిషన్‌లో పేర్కొన్న ఎమ్మెల్యేలు ఎవరూ విచారణను ఆలస్యం చేయడానికి అనుమతించకూడదని, ఎవరైనా ఆ దిశగా ప్రయత్నిస్తే తీవ్రంగా పరిగణించాలని స్పీకర్‌కు సూచించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహలతో కూడిన ధర్మాసనం గురువారం తీర్పును వెలువరించింది. రాజకీయ ఫిరాయింపులు అనేవి జాతీయస్థాయిలో చర్చనీయాంశం అవుతున్నాయని, వాటిని నిలువరించకపోతే ప్రజాస్వామ్యానికే అవి నష్టం తేగలవని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని తాము స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయలేకపోతే, రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ఉద్దేశాలే దెబ్బతింటాయని అభిప్రాయపడింది. 'ఆపరేషన్ సక్సెస్.. పేషంట్ డెడ్' అనే పరిస్థితికి స్పీకర్ అనుమతించేందుకు తాము వీలు కల్పించినట్టు అవుతుందని పేర్కొంది.ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టే నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు చేసిన అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. ఆ అధికారం స్పీకర్‌కే ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు సుభాష్ దేశాయ్ తదితరుల కేసులకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు రాజ్యాంగ బెంచ్ ఇచ్చిన తీర్పును ప్రస్తావించింది. అయితే, అనర్హత అంశాన్ని తేల్చే ముఖ్యమైన బాధ్యతను స్పీకర్‌కు లేదా చైర్మన్‌కు అప్పగించటం వల్ల.. రాజకీయ ఫిరాయింపులను సమర్థవంతంగా అరికట్టగలుగుతున్నామా? లేదా? అన్న అంశాన్ని పరిశీలించాల్సింది పార్లమెంటేనని తెలిపింది.

## ఎస్ఐఆర్‌పై చర్చించాల్సిందే..

**కొనసాగిన ప్రతిపక్షాల ఆందోళనలు...**

**పార్లమెంటు ఉభయసభల వాయిదా**



**న్యూఢిల్లీ, జూలై 31:**
బిహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్- ఎస్ఐఆర్)పై చర్చకు పట్టుబడుతూ విపక్షాలు చేపట్టిన ఆందోళనలతో పార్లమెంట్ ఉభయసభలు గురువారం స్తంభించిపోయాయి. పలుమార్లు వాయిదాలు పడుతూ కొనసాగిన సభలు ఎలాంటి చర్చలు లేకుండానే శుక్రవారానికి వాయిదా పడ్డాయి. ఇస్రో, నాసా సంయుక్తంగా నైసార్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టడంతో ఆయా శాస్త్రవేత్తలకు పార్లమెంట్ ఉభయసభలు శుభాకాంక్షలు తెలియజేశాయి. మరోపక్క, రాజ్యసభలోనూ తీవ్ర గందరగోళం కొనసాగింది. ఎస్ఐఆర్ అంశంతోపాటు ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాని మోదీ రాజ్యసభకు బదులివ్వలేదంటూ ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశాయి. నినాదాలతో సభను హోరెత్తించాయి. ప్రధాని మోదీ సభకు వచ్చి మాట్లాడాలని పట్టుబట్టాయి. ఆందోళనలు కొనసాగుతుండడంతో రాజ్యసభను కూడా శుక్రవారానికి వాయిదా వేశారు.

## రేపు కిసాన్ సమ్మాన్ నిధుల జమ

**20వ విడత కింద 20,500 కోట్లు విడుదల**



న్యూఢిల్లీ, జూలై 31: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద శనివారం (ఆగస్టు 2న) రైతుల ఖాతాల్లో సొమ్ము జమ కానుంది. కేంద్రం అమలు చేస్తున్న ఈ పథకం కోసం 20వ విడత నిధుల కింద రూ.20,500 కోట్లు విడుదలయ్యాయి. దీని ద్వారా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ధి కలగనుంది. ఆ రోజున వారాణసిలో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ నగదును రైతుల ఖాతాలకు బదిలీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బుధవారం ఉన్నత స్థాయి సమీక్ష జరిపారు. రైతుల ఖాతాకు ఏటా రూ.6,000 చొప్పున మూడు వాయిదాల్లో జమ అవుతుందని ఆయన తెలిపారు.

# గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం,తోవ్వ,జులై 31.**
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.గురువారం బయ్యారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్లో మండల తాహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన జరిగిన రేషన్ కార్డుల పంపిన కార్యక్రమంలో 29 పంచాయతీలలో గల 26 రేషన్ షాపుల పరిధిలో అర్హులైన 647 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల అవసరాలను విస్మరించిందని రేషన్ కార్డు లేక అనేకమంది పేద ప్రజలు రేషన్ పొందలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలోని అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరి తెచ్చుకున్నారని,ప్రభుత్వానికి అండగా మహిళలు నిలవాలన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఇండ్లు వస్తాయని, ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం మరో మూడు సంవత్సరాల కాలంలో అందరికీ ఇండ్లు ఇచ్చి తీరుతామని తెలిపారు.అనంతరం మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్హులైన వారికి చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మూల మధూకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి,సూరం సుధాకర్ రెడ్డి,జులకంటి సీతారాం రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,రాసమళ్ళ నాగేశ్వరరావు,బీజ్జా వెంకటేశ్వర్లు,సనప సోమేష్,ఆర్ఐలు ఉపేందర్,సందీప్,జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,లక్ష్మినారాయణ,రికార్డ్ అసిస్టెంట్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మునీష్ కుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్



**తొవ్వ,కేసముద్రం, జూలై 31:**
కేసముద్రం మండలం నారాయణపురం ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు పందుల ఉపేందర్ పెద్ద కుమారుడు మనీష్ కుమార్ (6) బాలుడు పై గుర్తు తెలియని దుండగులు దాడి చేయడంతో, కత్తి కాటుతో గాయాలపాలై మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయాన్ని తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ బాలుడు మనీష్ కుమార్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు భరోసా కల్పించి, గాయపరిచిన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

# విప్లవ ఉద్యమంలో నిబద్ధత కలిగిన కమ్యూనిస్ట్ కార్యకర్త కామ్రేడ్ లింగన్న

## -కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య.



**బయ్యారం,తోవ్వ,జులై 31.**
విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా కామ్రేడ్ లింగన్న పని చేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు.మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతు కామ్రేడ్ లింగన్న తన 20వ సంవత్సరంలోనే పార్టీలో చేరి పూర్తి కాలం కార్యకర్తగా పని చేశాడని,కొద్ది రోజుల్లోనే ప్రతిఘటనా దళాల్లో చేరడని,తన క్రమశిక్షణ,దృఢదీక్షతో దళ కమాండర్ స్థాయి బాధ్యతలు నిర్వహించాడని వక్తలు కీర్తించారు.క్రమ క్రమంగా ఎదిగి రాష్ట్ర నాయకుడి అయి పార్టీలో సిద్ధాంత పరంగా తన అధ్యయనాన్ని అభివృద్ధి చేసుకున్నాడని వారు అన్నారు.రాజకీయాలలో నిలకడగా సుదీర్ఘ కాలం ప్రయాణించి క్రమ శిక్షణకి మారు పేరుగా మారాడన్నారు.పార్టీ విధానాలను ఉక్క క్రమశిక్షణ గల సైనికుని వలే అమలు చేశాడనీ,ఆదివాసీల సమస్యలపై ముఖ్యంగా పోడు భూములు గిరిజన ప్రజలకే దక్కాలని పోరాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అడవి చట్టాలకు వ్యతిరేకంగా పోడు రైతులను ఏకం చేసి వాటి రక్షణ కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి అహర్నిశలు కృషి చేశాడని,అందుకే కామ్రేడ్ లింగన్న భూమిలో విత్తనంలా ప్రజల గుండెల్లో హత్తుకుపోయాడని వారు తెలిపారు.రోళ్లగడ్డ లోని పండగట్టులో పోలీసులు లింగన్న దళంపై కాల్పులు చేయగా లింగన్న కాలికి తూటా తగిలి తప్పించుకోలేకపోయాడని, క్షతగాత్రుడయిన లింగన్న ను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని బూటకపు మాటలు చెప్పారని వారు విమర్శించారు.అధికార మార్పిడి జరిగి 70 సం.లు గడిచినా ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో పాలకవర్గాల ఉన్నాయని,నేటి బీజేపీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారులకు, భూస్వాములకి,కోటీశ్వరులకి ఊడిగం చేస్తుందని వారు దుయ్యబట్టారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న క్రమంలో ,ప్రశ్నించిన వారిని నిర్బంధిస్తు,ప్రజల ప్రాథమిక హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడడమే ప్రతిఘటనా పోరాట యోధుడు కా.లింగన్న కి ఇచ్చే నిజమైన నివాళి వారు అన్నారు.ఈ సంతాప సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా.జెవి చలపతిరావు, కా.కే.గోవర్ధన్, కా.గౌని ఐలయ్య లు ప్రసంగించారు.వర్ధంతి కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల వెంకన్న,మోకాళ్ళ మురళీ కృష్ణ,బండారి ఐలయ్య,నందగిరి వెంకటేశ్వర్లు,జడ సత్యనారాయణ,ఊకే పద్మక్క,పుల్లన్న, సక్రు,లింగ్యా ,శ్రీశైలం, గుజ్జు దేవేందర్,శివ్వారపు శ్రీధర్,తుడుం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో బిడ్డ దారుణం

## బాలుడు మెడ పై కత్తితో దాడి

**గాయపరచి పరారైన గుర్తు తెలియని వ్యక్తులు - ఏరియా హాస్పిటల్ కి తరలింపు**

**ఉలిక్కి పడుతున్న గ్రామస్తులు - విచారణ చేపడుతున్న పోలీసులు**





**తొవ్వ ,కేసముద్రం, జులై 31:**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం ఎస్సీ కాలనీకి చెందిన పందుల ఉపేందర్ – శిరీష దంపతుల పెద్ద కుమారుడు మనీష్ కుమార్ (6) అనే బాలుడు పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో బాలుడు లేచి కేకలు వేయడంతో తల్లిదండ్రులు మేల్కొనే సరికి అగంతకులు పారిపోయారు. తీవ్రంగా గాయపడ్డ బాలుడిని స్థానిక వైద్యుని వద్దకు తీసుకొని వెళ్లి ప్రథమ చికిత్స చేసిన అనంతరం బాలుడిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. వివరాల్లోకి వెళితే బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం పందుల మునీష్ కుమార్ నారాయణపురం యుపిఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడు.తన తండ్రి ఉపేందర్ రోజువారి వృత్తిరీత్యా డ్రైవర్ గా పని చేయుటకు జాతీయ రహదారి నిర్మాణం పనులకు వెళ్లడం జరిగిందని,ముగ్గురు సంతానం చిన్న కుమారుడు నిహాల్ గత ఎనిమిది నెలల క్రితం ఇంటి ఆవరణలో నీటి సంపులో పడి మృతి చెందడం జరిగిందని, ఉండబడిన రేకుల ఇంటికి రెండు దర్వాజలు రోడ్డుకు ఉంటాయి. ఒక దర్వాజకి వెలుపల గొళ్ళెం ఉంది. మరో దానికి గొల్లెం లేదని, గొల్లం లేని మెయిన్ డోర్ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో తెల్లవారితే (గురువారం) గాయాల పాలైన మునీష్ కుమార్ తో పాటు తల్లిదండ్రులు, తమ్ముడు మోక్షిత్ కుమార్, నానమ్మ మంగమ్మ ఒకే దగ్గర నిద్రిస్తుండగా ఒక్కసారిగా మునీష్ కుమార్ మేల్కొని రోధిస్తుండడంతో నానమ్మ తండ్రి చూడడంతో బాలుడు స్కూల్ యూనిఫామ్ లో కత్తికాటుతో రక్తస్రావడంతో ఉండడంతో వెంటనే గ్రామంలోని స్థానిక వైద్యుని వద్దకు తీసుకెళ్లగా అతను చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని తెలిపారని , మాకు ఎలాంటి పగలు ప్రతీకారాలు లేవని కావాలని బాలుడిపై దుండగులు దాడి చేశారని పేరొఎల్కన్నారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ట్రైనీ ఎస్సై నరేష్, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్రామాల అభివృద్ధేరాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**తాళ్ల పూసపల్లి గ్రామంలో సిసి రోడ్డు ,సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం**

**కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్**



తొవ్వ ,కేసముద్రం, జూలై 31:
గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూకె మురళి నాయక్ అన్నారు. మండలంలోని తాళ్లపూస పల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత ,అన్ని రకాలుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేటీ కొమురయ్య గౌడ్,ఉపాధ్యక్షులు బండారి సత్తయ్య,కార్యదర్శి శీలం యాకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల రాములు , పెటెరి వెంకన్న, కాలేరు వెంకన్న మాజీ సర్పంచ్ కందుకూరి దాసు, రవి ,నాగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో మేలు

## పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం



**తొవ్వ, ఇబ్రహీంపట్నం, జులై 31**
సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందనిపేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఉందని.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పలువురు లబ్ధిదారులకు తొర్రూరు క్యాంపు కార్యాలయంలో %జవీ=ఖీ% చెక్కులు అందించారు..ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ..వైస్ ఛైర్మన్ %జ౧%,భాస్కర చారి, తుర్క యంజాల్ మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ కొత్తకురుమ మంగమ్మ శివకుమార్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సదస్సులో ఆర్ఎంపీ, పీఎంపీ లందరూ పాల్గొనాలి

## ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు



**తొవ్వ,తొర్రూరు జులై 31 :**
కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమక్షంలో ఆగస్టు 4న నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి పి.ఎం.పి అవగాహన సదస్సులో ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు పాల్గొనాలని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హనుమంతు మాట్లాడుతూ తొర్రూరు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లుగా కొనసాగుతున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొనాలని లేనియెడల వారిపై సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. ఆగస్టు 4న ఎన్ని పనులున్న వదులుకొని ఈ అవగాహన సదస్సులో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్న, తొర్రూరు మండల గౌరవ అధ్యక్షులు సింగారపు భీమయ్య, ప్రధాన కార్యదర్శి మన్నెం వెంకన్న, కోశాధికారి గద్దల వెంకటేష్, ఉపాధ్యక్షులు గద్దం రాజమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య, గౌరవ సలహాదారులు బైరి శంకరయ్య, కే విశ్వనాథం, బిక్షపతి, జంజీరాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల యంత్రాలు కాదు, మనుషులే

## TUCI కోశాధికారి. లెనిన్




**ఖమ్మం తొవ్వ ప్రతినిధి, జులై 23**
అంగన్వాడీ టీచర్లు యంత్రాలు కాదు మనుషులే అని టి యు సి ఐ కోశాధికారి లెనిన్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. గురువారం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను యంత్రాల్లా కాకుండా మనుషులుగా చూడాలని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల్లో టీచర్లుగా, హెల్పర్లుగా విధులు నిర్వహిస్తున్న వారిపై ప్రభుత్వం విధించిన అదనపు పనిభారం అమానుషమని అన్నారు. ముఖ్యంగా నెట్‌వర్క్ సరిగ్గా లేని చోట్ల పోషణ్ ట్రాక్ యాప్లో ఫీల్డ్ క్యాప్చర్ చేయాలన్న నిబంధన అమలులో అసాధ్యమని పేర్కొన్నారు.ఫేస్ క్యాప్చర్ నిబంధన వల్ల టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ సాంకేతిక నిబంధనలు ఆచరణలో సాధ్యపడవని తేలడంతో, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.%ఖజ×% డిమాండ్లు:1.పోషణ్ ట్రాక్ యాప్ లో ఫేస్ క్యాప్చర్ విధానం రద్దు చేయాలి. నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో లాగిన్ సమస్యలు పరిష్కరించాలి. 2.టీచర్లను అవమానకరంగా చూడకుండా, పూర్తి గౌరవం కలిగిన ఉద్యోగులుగా పరిగణించాలి3.ఎ అంగన్వాడీ సిబ్బందికి నూతన నియమాలు పరిచయం చేసే ముందు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలి. ఉద్యోగ భద్రత, వేతనాలు, మరియు సమయపాలన సమస్యలు పరిష్కరించాలి. శీలం.లెనిన్.వ్యాఖ్యలు: "అంగన్వాడీ టీచర్లు యంత్రాలు కాదు. వారికి కూడా కుటుంబాలు ఉన్నాయి. ఈ విధంగా మనుషులపై మానవతా విరుద్ధంగా వ్యవహరించడం శోచనీయమైనది.ఈ సందర్భంలో పలువురు ఉద్యోగులు, మహిళా సంఘాలు కూడా TUCI వ్యాఖ్యలకు మద్దతు తెలిపాయి.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు తెల్ల రేషన్ కార్డులు

**గత ప్రభుత్వంలో ఒక్క కార్డు కూడా రాలే - నేడు మండలానికి 4000 నుండి 5000 వరకు కార్డులు**

**మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి కురవి (సీరోలు) జూలై 31,**
తెల్ల రేషన్ కార్డుకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఇస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్, అన్నారు. గురువారం సిరోలు మండలంలోని కొత్తూరు సి గ్రామంలో తాసిల్దార్ పున్నం చందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు తో కలిసి లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుంచి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. గత పాలకులు ప్రగల్బాలు పలుకుతూ అది చేయలేదు ఇది చేయలేదని మాటలకే ఉన్నారని పనులకు లేరని ఆయన ఎద్దేవా చేశారు. ఏ ప్రభుత్వంలో కూడా ఒక మండలానికి నాలుగు నుంచి ఐదువేల వరకు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని అన్నారు. డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కృషితో ఉమ్మడి కొరివి మండలానికి అనేక అభివృద్ధి పథకాలు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ బేస్మట్టం లెవెల్ కట్టుకున్న వారికి లక్ష రూపాయలు వారి అకౌంట్లోకి జమైనట్లు ఆయన తెలిపారు. కొత్త రేషన్ కార్డులు వచ్చినవారు గ్రామంలోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీరోలు తహసీల్దార్ పున్నం చందర్. పంచాయతీ కార్యదర్శి అశోక్. ఉపాధ్యక్షులు బుడిగె లక్ష్మయ్య. మలిశెట్టి వేణు. రేషన్ డీలర్ మలిశెట్టి సత్యనారాయణ. యూత్ నాయకులు రాయభారపు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుంది**

**తొవ్వ,కేసముద్రం ,జూలై 31**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు.గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్,అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవలన్నారు.తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ,గిరిజన నృత్యం చేసిన గిరిజన మహిళలు.గిరిజనుల తో కలిసి గోధుమ బట్టలు నెత్తిన పెట్టుకున్న ఎమ్మెల్యే డా మురళీ నాయక్ .ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉంది.శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సాంస్కృతిక వైభవానికి నిదర్శనం అన్నారు. ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు.పూలను, ప్రకృతి ని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవటం మన సంస్కృతి,సంప్రదాయాలకు చిహ్నంగా మారిం దన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తండావాసులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి నీటిని దోచుకోవడమే ఏపీ లక్ష్యం

**BRSV మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్**



**తొవ్వా,జూలై 31. చౌటుప్పల్ :**
తెలంగాణకు జలగండంగా మారేలా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడం తీవ్రంగా ఖండించదగిన విషయమని %దీ=ాు౦% విద్యార్థి నాయకులు హెచ్చరించారు.చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో మాతృశ్రీ డిగ్రీ, అరవిందు జూనియర్ కాలేజ్, నలంద డిగ్రీ కాలేజ్, శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో విద్యార్థులందరికీ "తెలంగాణ నీటి హక్కుల" పై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ "బనకచర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరిలోని తెలంగాణ వాటాను దోచుకోవడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం పని చేస్తోంది. ఇది సాక్షాత్తూ తెలంగాణ రైతన్నల ఆహారం లాక్కోవడమే," అని విమర్శించారు..గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా మారిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్ల గోదావరిలో తెలంగాణ హక్కులు ఖూని అవుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీలు నోరుమెదపకపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ..పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కి 200 టీఎంసీల నీళ్లను రాయలసీమకు తరలించే ప్రయత్నాన్ని ఖండించాలి. బనకచర్లను అడ్డుకోవడం ప్రతి తెలంగాణ విద్యార్థి, ప్రతి యువతికి కర్తవ్యం" అని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో ఉస్మానియా యునివర్సిటీ విద్యార్థి నాయకులు అదేపు సురేష్ కుమార్ ,%దీ=ాు౦% మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, కోశాధికారి ఎండీ ఫారన్, కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు మలిగే బాలకృష్ణ, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి, గంగాదేవి శివ, ఉదరి రాకేష్ చింటు, సురేష్, గట్టు సుందర్, తదితరులు పాల్గొన్నారు


## పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన రాచకొండ కమిషనర్ జి.సుధీర్ బాబు ఐపీఎస్



**తొవ్వ : 31 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**
రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన టివి హనుమంతరావు అడిషనల్ డీసీపీ,స్పెషల్ బ్రాంచ్, ఎం సుగుణ, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, (అకౌంట్స్), మహమ్మద్ షర్ఫుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీసీఎస్ ఎల్ బి నగర్, డి రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్, కంట్రోల్ రూమ్, మహమ్మద్ ఫైజుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీఐ సెల్, వి సాగర్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ , ఉప్పల్ ఉమెన్ పోలీస్ స్టేషన్, మహమ్మద్ షంషేర్ ఖాన్, ఏఆర్ ఎస్ఐ హెడ్ క్వార్టర్ భువనగిరి లకు సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ పోలీస్ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం చాలా సవాళ్ళతో కూడుకున్నదని, విధి నిర్వహనలో ఎన్నో వడిదుడుకులు ఎదురుకుంటూ ఇన్ని సంవత్సరాలు ప్రజలకి సేవ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరుట్లగ్రామంలోఅంగరంగవైభవంగా పోచమ్మతల్లి బోనాల ఉత్సవాలు

**పోచమ్మ తల్లి దేవాలయంలోప్రత్యేక పూజలు చేసిన పాండు రంగారెడ్డి**



**తొవ్వ, ఇబ్రహీంపట్నం, జులై 31**
మంచాల మండలంఆరుట్లగ్రామంలో పోచమ్మ తల్లిఉరబోనాలఉత్సవాలు అంగరంగవైభవంగాఘనంగాజరిగాయిముందుగాపోచమ్మతల్లిదేవాలయం లో గుడి నిర్మాణ దాత వేదిరె పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులు గ్రామపెద్దలుమాజీప్రజాప్రతినిధులుపోచమ్మతల్లిదేవాలయంలోప్రత్యేకపూజలునిర్వహించారుఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదులకు రక్షణ చట్టాల కోసం ఉద్యమిస్తాం

**లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్**

**ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**




**తొవ్వ, జులై 31. వరంగల్:**
వరంగల్ కోర్టు ఆవరణలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిలభారతీయ న్యాయవాద సంయుక్త ఆదివక్త మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పడే మరియు జూనియర్లకు 5 వేల ఉపకారవేతనం ఇవ్వాలని పోరాటాలు నిర్వహిస్తామన్నారు రాబోయేటటువంటి బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికల్లో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వేసి గెలిపించవలసిందిగా కోరుచున్నాము అన్నారు ఇబ్రహీంపట్నం కోర్టు బార్ అసోసియేషన్ సోసియేషన్ ప్రెసిడెంట్ వలస సుధీర్ మాట్లాడుతూ నర్రి స్వామి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే సామాజిక న్యాయం కోసం న్యాయవాదుల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వలుస సుధీర్, రమాకాంత్ జనరల్ సెక్రెటరీ, జైపాల్ వైస్ ప్రెసిడెంట్, లేడీ రిప్రజెంటేటివ్ అరుణ కోటేశ్వరరావు, మాధవ్, కమలాకర్,అనేక మంది న్యాయవాదులు పాల్గొన్నారు

# మహిళలు స్వయం ఉపాధితో అన్ని రంగాల్లో రాణించాలి

## మాజీ సర్పంచ్ బొమ్మెర ఎల్ల గౌడ్



**తొవ్వ, నెల్లికుదురు, జులై 31**

మహిళలు స్వయం ఉపాధితో అన్ని రంగాల్లో రాణించాలని ఎర్రబెల్లి గూడెం మాజీ సర్పంచ్ బొమ్మెర ఎల్ల గౌడ్ మహిళలకు సూచించారు. గురువారం ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ని బస్టాండ్ సెంటర్లో నూతనంగా అదే గ్రామానికి చెందిన చెడుపాక భూలక్ష్మి అనే మహిళ ఏర్పాటు చేసుకున్న కూరగాయల , కూల్ డ్రింక్స్ షాప్ నుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళలు స్వశక్తితో ఎదగడానికి చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలన్నారు. అందుకు అవసరమైన రుణాలను స్వయం సహాయ సంఘాల ద్వారా పొందాలని, అందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు.గ్రామంలో కూరగాయల షాపు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలలో కూరగాయలు విక్రయించాలని వారిని కోరారు. తాజా కూరగాయలను అందుబాటులో ఉంచి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి గుండెబోయిన అశోక్ యాదవ్, గుండెబోయిన యాకయ్య, గౌడ సంఘం అధ్యక్షులు పల్లె వెంకట్రా ములు గౌడ్, వివిధ పార్టీల నాయకులు సముద్రాల వెంకన్న, పెరుమాండ్ల నరేష్, తడక కుమార్, బొమ్మగాని వెంకన్న గౌడ్, బొమ్మెర అనిల్ గౌడ్, గాదె మదర్, గాదే వెంకన్న, అశోక్, వీరభద్రం యాదవ్, గజ్జి ఐలయ్య, మచ్చ వరుణ్, వంగాల ఈశ్వర్, వంగాల రవి, గద్దల రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ వంగాల సోమయ్య, కారోబార్ బండారి రాములు, షాపు నిర్వాహకులు చెడుపాక నరేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి



**ాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 31**

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామ కాంగ్రెస్ నాయకులు నోముల లింగస్వామి కుమారుడు నోముల అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రి అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ. సేవాభావాన్ని కనబర్చడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల సుదర్శన్, నోముల లింగస్వామి, నోముల ప్రవీణ్,నోముల విష్ణు, నోముల కృష్ణ,సుర్వి అశోక్, శ్రీకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి గూడెంలోసీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**తొవ్వ, నెల్లికుదురు, జులై 31**

మండలంలోని ఎర్రబెల్లి గూడెంలో సీఎం సహాయ నిధి చెక్కులను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ నేతలు లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గ్రామంలో ఆరోగ్యశ్రీ వర్తించని రోగులు ఆధ్వర్యంలో పడవద్దని అలాంటి వారుఎవరైనా ఉంటే వారి చికిత్స నిమిత్తం ఖర్చు చేసిన ఆసుపత్రి బిల్లులను తమకు అందించినట్లయితే స్థానిక ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందే విధంగా కృషి చేస్తామన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. గ్రామస్తులు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె యాకయ్య గౌడ్, మాజీ సర్పంచ్



బండారు మల్లయ్య, కారోబార్ బండారి రాములు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి గుండెబోయిన అశోక్ యాదవ్, కాంగ్రెస్ మండల కార్యదర్శి సొంటి రెడ్డి అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పనికర ఉపేందర్ యాదవ్, నాయకులు శ్రీరాముల ముత్తయ్య తదితరులున్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన హుస్సేన్ నాయక్



**మహబూబాబాద్,తోవ్వ,జులై 31.**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను జాతీయ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అభినందించారు .ఇటీవల జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో రిలేటవిస్టిక్ ఆస్ట్రానమీ అనే అంశంపై పరిశోధన చేసి ప్రాజెక్టును సమర్పించిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం లభించింది.ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంతటి చిన్న వయస్సులో అంతరిక్షానికి సంబంధించిన ప్రాజెక్టులు చేసి నాసాకు పంపడం అభినందనీయం అన్నారు.కష్టపడి చదివితే ఎంతటి గమ్యాన్ని అయినా సులువుగా చేరుకోవచ్చు అని,క్రమశిక్షణతో నేర్చుకున్న విద్యాబుద్ధులు అన్నింటినీ దేశాభివృద్ధికి ఉపయోగించాలన్నారు.శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య విద్యార్థులను ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఏజీఎం చేతన్,స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు,పార్వతి,గౌతమి తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మదార్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి,డీన్ నరేష్,నాసా ఇంచార్జి కాశీ విశ్వనాథ్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ షాహానాజ్,టెన్త్ ఇంచార్జి మురళి,ఏవో సుధాకర్, యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**రామలింగేశ్వర స్వామి ఆలయ పున ప్రతిష్టాపన లోఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**ఆలయంలో పాకశాల నిర్మాణానికి 5 లక్షల సొంత నిధులు మంజూరుకు హామీ**



**తొవ్వ, నెల్లికుదురు, జులై 31**

శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు నెల్లికుదురు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆ భగవంతున్ని కోరారు.మండల కేంద్రమైన నెల్లికుదురులో సుమారు కోటి వ్యయంతో పునర్నిర్మాణం చేసిన శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన యంత్ర ప్రతిష్ఠ, నవగ్రహ, సుబ్రహ్మణ్య స్వామి, వాసవి మాత ప్రతిష్ఠ, దేవాలయ సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి వారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. తెలపడంతోపాటు.ఈ ఆలయ అభివృద్ధిలో భాగంగా శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో పాకశాల నిర్మాణానికి ఎమ్మెల్యే తన సొంత నిధుల నుండి 5లక్షల రూపాయలు ఇస్తానన్నారు. తెలియజేశారు... శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు నెల్లికుదురు గ్రామ ప్రజల పై ఉండాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పడి పంటలు బాగా పండాలని ఆ దేవుణ్ణి వేడుకున్నారు.. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మండల నేతలతో పాటు స్థానిక నేతలు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, సీనియర్ నేత నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ జల్లా వెంకటేష్,, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా నేత ఆకుతోట సతీష్, మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు రాచ వెంకట్ రెడ్డి, పులి వెంకన్న, వెన్నం క్రాంతి రెడ్డి, సలుగు హనుమంతు పటేల్, పులి నరసయ్య, కొప్పు శ్రీను, ఆయా గ్రామాల నేతలు కార్యకర్తలు ఉన్నారు....

# పట్టణ నడిబొడ్డున ఉన్న ఓసి క్లబ్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**- సీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి**




**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, జులై 31:**

పట్టణ నడిబొడ్డున ఉన్న ఓసి క్లబ్ ను ప్రైవేట్ వ్యక్తులు చలామణి చేస్తున్నారని తక్షణమే ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ప్రజల బహుళ ప్రయోజనాల కోసం వినియోగించాలని సీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ఓసి క్లబ్ ఎదురు రిలే నిరాహార దీక్షలు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా దీక్షలను ప్రారంభించి దీక్షలో కూర్చున్న బి. అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ... సుమారు రెండు ఎకరాలు, 50 కోట్ల రూపాయలు విలువచేసే ఓసి క్లబ్ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో చలామణి అవుతుంది. ప్రభుత్వ క్లబ్ తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ క్లబ్ అని ఆధారాలతో నిరూపించి మరీ ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తున్నామని చెప్పారు. చలో కలెక్టరేట్ నిర్వహించి జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే, ఎంపీ ల దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్లామని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కబ్జాకు గురికాకుండా తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. క్లబ్ ను స్వాధీనం చేసుకొని ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల బహుళ ప్రయోజనాల కోసం వినియోగించాలని అన్నారు. కార్మికుల ఉపాధి కోసం వెండింగ్ జోన్, దాశరథి కళాక్షేత్రం గాని ఎడ్యుకేషనల్ హబ్ కానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇండోర్ స్టేడియం ఇలాంటివి ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం వినియోగించాలని కోరారు. క్లబ్ ను ప్రభుత్వం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోకపోతే దశలవారీగా ఆందోళన నిర్వహిస్తూ, ముఖ్యంగా ఆగస్టు 4న కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, తోట రాజకుమారి, మంద శంకర్, ఎర్రోజు పద్మ, భీమరాజు వెంకన్న, కూరాకుల పాల్, గార రవిచంద్రబోస్, మేక వెంకటేష్, ఎండి షంషీర్, ఎండి అలీమా, బిచ్చా నాయక్, వెతుకు కుమార్, వంగూరి నాగేంద్రబాబు, పేరం ప్రసాదు, తాజా మియా, రమా గుండోజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**బయ్యారం,తోవ్వ,జులై 31.**

బయ్యారం మండలంలోని బాలాజీ పేట గ్రామం నుండి దాదాపు 30 కుటుంబాలు గురువారం సింగిల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్,సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని ,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని,ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి, చాగర్లమూడి భాస్కర్, తెల్లం బిక్షం,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ బానోత్ రాము నాయక్,మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, తగిరె సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ సనప



సోమేష్, లక్ష్మి, నిర్మల, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు,భూక్యా రవి నాయక్, బొమ్మ కంటి రాంబాబు,బరిగెల ఉపేందర్, చెరుకుపల్లి నరసయ్య, మంగీలాల్, తొట్టి కృష్ణ,తాడబోయిన ప్రభాకర్, పోలేబోయిన వెంకటేశ్వర్లు, లింగ్య నాయక్, బోడ రమేష్, నాగరాజు, పగడాల శ్రీను,పోతుగంటి సుమన్, నాయిని శ్రీనివాస్ రెడ్డి,తొట్టి అశోక్, గోపాల్, క్రాంతి, భీముడు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకోవాలి

## మహబూబాబాద్ భూములపై చర్చ



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, జులై 31:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ భూములపై ఆక్రమణలను తొలగించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నీటిపారుదల శాఖ, హైడ్రా, రెవెన్యూ, ఆర్%డ%ఆర్ శాఖల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వందల కోట్ల రూపాయల విలువైన నీటిపారుదల భూములపై ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ భూములను కంచెలతో రక్షించి, వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. భూముల రక్షణలో ఎదురయ్యే చట్టపరమైన సమస్యలను పరిష్కరించడానికి నీటిపారుదల శాఖ కోసం ప్రత్యేక జీపీని నియమించాలని అడ్వొకేట్ జనరల్‌ను కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అత్యంత విలువైన నీటిపారుదలశాఖ భూములు అడ్డదిడ్డంగా ఆక్రమణలకు గురి అయ్యాయి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు మహబూబాబాద్ లో తీవ్ర చర్చకు తెరతీసింది.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు ఆచరణలోకి వస్తాయా అనే చర్చ జరుగుతోంది.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

## జిల్లా పౌర సంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్





**తొవ్వ, మహబూబాబాద్, జులై 31**

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు,గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమిరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు, వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు, జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారధులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు,ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, దప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కి యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ముురుగు కాల్వలో చెత్తాచెదారం

## ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలు - పట్టించుకోని మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు

**తోవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై,31:** 24 వ వార్డులో దుర్గంధంతో ప్రజలు విసిగిపోతున్నారు. మురికి కాలువలు, కాల్వ చుట్టుపక్కన అధికంగా చెట్లు పెరిగి చాలా రోజులవుతున్నా పట్టించుకోకపోవడం వల్ల దుర్వాసన వెదజల్లుతుంది. ఈ విషయాన్ని మున్సిపాలిటీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం వల్ల కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువ చెత్తాచెదారంతో నుండి ఉండడంవల్ల ప్రవాహం ఆగిపోయింది. మురికి కాలువలు నిండిపోవడంతో దీంతో



ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి వార్డు ప్రజలు రోగాల పాలవుతున్నారు. మురికి కాలువలో పందులు బొరులుతున్నాయి. దీనివల్ల ప్రజలేంతో రోగాల పాలవుతున్నారు అని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు కాలువలను, చెట్లను శుభ్రం చేసి, వారి యొక్క సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.

# కార్మికుల ఆకలి అరుపులపై ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్న సిపిఐ నేతలు

**ఐదు రూపాయల భోజనానికి శంషాబాద్ లేబర్ అడ్డా కార్మికుల వినతులు వర్ధిలేకపోతున్నాయి**

**గత ఎన్నికల్లో హామీలిచ్చిన నేతలు ఇప్పుడు పట్టించుకోవడం లేదని మండిపడుతున్న కార్మికులు**

**ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డుపై ధర్నాకు సన్నద్ధత %-% సిపిఐ నేతల పిలుపు**



**శంషాబాద్ తొవ్వ ప్రతినిధి, జులై 31**

శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద పనిచేస్తున్న రోజువారి కార్మికులు ఐదు రూపాయల భోజనం అందించాలని ప్రభుత్వాన్ని పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఉప్పల్ కమిషనర్ వంటి అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిరాశకు గురయ్యారు."మేము పేదలు కావచ్చు గాని మాకూ గౌరవంతో జీవించాలనే హక్కు ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్ని నేతలు మర్చిపోయారు. ప్రేమలేని పాలకుల వల్ల మా జీవితం మిగిలేదేంటీ?" అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఐ నాయకులు %-% మండల కార్యదర్శి నర్రా గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం స్టేట్ కమిటీ సభ్యుడు గిలక రాజు, నరేష్ తదితరులు ఈ అంశంపై కార్మికులతో చర్చించారు. త్వరలో ఎయిర్‌పోర్ట్ హైవే రోడ్డుపై పెద్దఎత్తున ధర్నాకు పిలుపునివ్వాలన్న ఆలోచనలో ఉన్నట్టు వెల్లడించారు."స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట కూడా నిరసన చేపడతాం. మాటలు కాదు... చర్యలు కావాలి" అని నేతలు హితవు పలికారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జులై 31**

వీరవెల్లి సన్ రైస్ కన్వెన్షన్ లో వలిగొండ మండలం చిత్తాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగు అంజిరెడ్డి కుమారుడు ఏనుగు సురేందర్ రెడ్డి – సుష్మిత రెడ్డి వివాహానికి గురువారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ,మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, చిత్తపురం మాజీ సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ,ఉన్నత, పాఠశాలలో బాలికలకు మూత్రశాలలు మరుగుదొడ్ల కొరత



**దంతాలపల్లి జూలై 31 2025:**

తెలంగాణ రాష్ట్రంలో 13,700 గ్రామ పంచాయతీలు మరియు 36,700 అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, పారిశుద్ధ్య సౌకర్యాల కల్పనపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ .ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు పేద విద్యార్థినుల పారిశుద్ధ్య అవసరాలను తీర్చే సమయం లేదా అని బహుజన్ సమాజ్ పార్టీ, మహబూబాబాద్ జిల్లా యూనిట్ ప్రశ్నించింది. పాఠశాలల్లో మరుగుదొడ్లు, శానిటరీ నాప్‌కిన్లు మార్చుకునే గదులు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని బీఎస్పీ పేర్కొంది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS), 2005 కింద తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,700 గ్రామ పంచాయతీలలో (36,000 అంగన్‌వాడీ కేంద్రాలతో సహా) మరియు ప్రతి ప్రభుత్వ/ప్రభుత్వేతర పాఠశాలలో తప్పనిసరిగా మరుగు దొడ్లు, ఇంకుడు గుంతలు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ, మహబూబాబాద్ జిల్లా యూనిట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.గ్రామీణ ప్రాంతాల్లోని పేద ఆడబిడ్డలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని బీఎస్పీ నొక్కి చెప్పింది. ఈ చర్యలు విద్యార్థుల ఆరోగ్యాన్ని, విద్యను ప్రోత్సహించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తాయని పార్టీ తెలిపింది. ఈ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని కోరింది.

# దంతాలపల్లి మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**దంతలపల్లి జూలై 31 2025:**

నేడు దంతాలపల్లి మండల కేంద్రంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డా,,రాంచందర్ నాయక్ గారి సహకారంతో వచ్చిన %జవీ=ఖీ% ల లబ్దిదారులు గన్న. లింగమ్మ %ఎ/శీ% రామయ్య దర్శనాల. అనిల్ %ఎ%/0 ఎర్ర ఎల్లయ్య గార్లకు %జవీ=ఖీ% చెక్కులను పంపిణీ చేసిన %కావీజ% వైస్ చైర్మన్ తొర్రూర్ %డ% దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ . కార్యక్రమంలో పాల్గొన్న .క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న. పొన్నేటి బాలాజీ. గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి వీరన్న . యాకన్న. రవి.నెహ్రూ .వెంకన్న .ప్రశాంత్.సాయి.సందీప్కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైమాస్ట్ లైట్లను, సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎస్పీలు

**వనపర్తి జూలై 31**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులోని ఈ కూడలిలో హైమాస్ట లైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థుల తోపాటు పట్టణ వాసులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారులిబి ఒక్క సీసీ కెమెరా వంద నిఘా నేత్రాలతో సమానమని పేర్కొన్నారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, పీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

1/08/2025
శుక్రవారం

## మీ పాలన తీరు తోనే గురుకులాల్లో ఫుడ్ పాయిజన్

మంత్రి పొంగులేటి ఫైర్



**తొవ్వ ,ప్రతినిధి జులై 31:**
గత 10 ఏండ్ల మీపాలన తోనే గురుకులాల విద్యార్థులకు ఈ దుర్గతి పట్టిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి వారిని మణిరత్నాలుగా తీర్చిది.ద్దుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఖమ్మం జిల్లాలోని తన నియోజకవర్గ కేంద్రం కూసుమంచిలో పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో రూ.5.50 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి శంకుస్థాపన, అద నపు తరగతి గదులకు ప్రారం భోత్సవం చేశారు. తమ ట్రస్ట్ (పీఎస్ఆర్) ద్వారా మండలంలోని 8వ తరగతి విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేపట్టారు. పాఠ శాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ . "గత ప్రభుత్వ పెద్దలుచేసిన నిర్వాకం వల్లే గురుకులాల్లో ఫుడ్పాయిజన్ జరిగిందని, ఇతరత్రా సమస్యలు ఏర్పడ్డాయని అవాకులు, చవా కులు పేలుతున్నారు. ఈ దౌర్భాగ్యం, పదేళ్ల వారి పరిపాలన తీరువల్ల కాదా?అని ప్రశ్నించారు , పాడైన వ్యవస్థను బాగు చేసే బాధ్యత ప్రభుత్వం స్వీకరించింది. శిథిలావస్థకు చేరిన రైసు మిల్లుల్లో, కోళ్ల ఫారాల్లో విద్యాసంస్థలను నడిపినవారికి.. ఈ ప్రభుత్వాన్ని విమ ర్శించే అర్హత లేదని ధనిక రాష్ట్రాన్ని రూ.8.19 లక్షల కోట్ల అప్పులపాలేసినవారు నిస్సిగ్గుగా విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల రూపంలో నుంచి 4వేల మంది విద్యార్థులు కులమతాలకు అతీతంగా ఒకేచోట చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. వసతిగృహ విద్యార్థుల డైట్ ఛార్జీ లను 40శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచాం" అని మంత్రి వివరించారు.

చెప్పిన బ్యాంకు ఖాతాల్లో వేసింది.తర్వాత మోసపోయినట్లు గ్రహించి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసింది. ఆ మేరకు తూత్తుకుడి సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపారు. బాధితురాలు జమ చేసిన నగదుకు సంబంధించిన బ్యాంకు ఖాతాల వివరాల ద్వారా నిందితులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంకు చెందిన పల్లి పరమేశ్వరరావు (28), విజయవాడకు చెందిన చంద్రశేఖర్ (40), అడుసుమిల్లికి చెందిన శివరామ్‌ప్రసాద్ (43)గా గుర్తించింది. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన పోలీసులు వారిని అరెస్టు చేసి తూత్తుకుడికి తీసుకొచ్చారు. వారిని మంగళవారం తూత్తుకుడి కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు. నిందితుల నుంచి 6 సెల్‌ఫోన్లు, ఏటీఎం కార్డులు, బ్యాంకు పాస్ పుస్తకాలు వంటివాటిని స్వాధీనం చేసుకున్నారు.

# ఏనుగెళ్లింది తోక చిక్కిందన్నట్లు పాలమూరు నిర్వాసితుల స్థితి

## పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలి





## కొడంగల్ ప్రాజెక్టు అంచనాలు రూ.4,500కోట్లకు ఎలా పెరిగాయి..

## చెంచా మట్టి తీయకుండా రూ.600 కోట్లు చెల్లింపులు ఏంది?

### నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వాల్సి అవసరమైతే రైతులను పిలిచి మాట్లాడాలి

**తొవ్వ డెస్క్ ,జులై 31:**
ఏనుగెళ్లింది తోక చిక్కింది లా నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్వాసితుల పరిస్థితి ఉందని పాలమూరు పులిబిడ్డనని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ముందుగా పాలమూరు-రంగా రెడ్డి ఎత్తిపోతల పథకం పనులను పూర్తిచే యాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. ఉత్తర తెలంగాణకు కాళేశ్వరం, దక్షిణ తెలంగాణకు పాలమూరు ప్రాజెక్టు ఎంతో కీలక మైందని ఆమె పేర్కొన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితు లైన దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామస్తులు, రైతులతో గురువారం ఆమె దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామస్తులు
ముఖాముఖిగా మాట్లాడారు. నీళ్లు రాని పైపుల కోసం ఊరును ముంచడం ఎందుకని నిలదీశారు. రూ.2,900 కోట్ల ప్రాజెక్టు అంచనా ఒకేసారి రూ.4,500కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. ప్రాజెక్టు పని ప్రారంభం కాకముందే అడ్వాన్స్ గా రూ.600 కోట్లు చెల్లించడం ఏమిటన్నారు. చెంచామట్టి తీయకుండా అంచనాలు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదు

రైతు లేనిది రాజ్యం లేదని, రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నడూ బాగుండదని ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత అన్నారు. రాజ్యం బాగుండాలంటే రాష్ట్ర ప్రజలు బాగుండాలన్నారు. ప్రాజెక్టు బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని వారికీ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న రైతులతో మళ్లీ ఒకసారి ప్రభుత్వం పిలిచి చర్చించాలనిడిమాండ్ చేశారు . ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు పరిహారంగా రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షలు, ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వం కోల్పోయే కోల్పోతున్న వారికి అన్నిరకాల సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఇటు 'పాలమూరు'.. అటు కాళేశ్వరంపాలమూరు ప్రాజెక్టు పూర్తయితే 1.8లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, అలాంటి ప్రాజెక్టు పూర్తయితే



కేసీఆర్ కు పేరొస్తుందనే ఉద్దేశంతో కేవలం లక్ష ఎకరా లకు సాగు నీరు వచ్చే ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల తెలిపారు. కేసీఆర్ కాళేశ్వరంలో కూడా పైపులతో నీళ్లందించి ఇరిగేషన్ పెంచారని గుర్తుచేశారు. నిజామాబాద్ జిల్లాలో కూడా భూ బాధితులకు ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చి రైతులను ఆదుకున్నారని

# జంపింగ్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలి

## సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ గౌరవించాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 31:**



సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఇంకా విచారణ అవసరం లేదని.. వెంటనే స్పీకర్ వారి ఎమ్మెల్యే పదవులు రద్దు చేయాలనీ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం అయన ఓ ప్రకటన ద్వారా తెలియజేస్తూ . 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని, గెలవడానికి గులాబీ సైన్యం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గౌరవప్రదమైన స్పీకర్ పదవిని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ చేసిన నీతిమాలిన, రాజ్యాంగ వ్యతిరేక ఫిరాయింపుల రాజకీయానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ లాంటిదని తెలిపారు. పార్టీ తరఫున ఎన్నికైన 10 ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగినా కష్ట కాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది కార్య కర్తలకు ధన్యవాదాలు చెప్పారు. రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అడ్డగోలు, అప్రజాస్వా మిక, అవినీతి రాజకీయాలను ఎక్కడికక్కడఎండగడుతూ పార్టీకి అండగా ఉన్న లక్షలాది మంది కార్యకర్తలు గొప్పస్ఫూర్తి చాటారని కొనియాడారు. రాహుల్ గాంధీ ఆచరించాలి.పార్టీ మారితే ఆటోమేటిక్గా అనర్హత వర్తిం చాలని పాంచ్ న్యాయ్ పేరుతో చెప్పిన రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు తీర్పుని స్వాగ తించాలని మాజీమంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. పాంచ్ న్యాయ్ పేరుతో చెప్పిన నీతులను రాహుల్ గాంధీ ఆచరణలో చూపిం చాలని కేటీఆర్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత విధిస్తూ వెంటనే నిర్ణయం తీసుకోవా లని కేటీఆర్ డిమాండ్ చేశారు

# స్పీకర్ గారు ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

## పార్టీ ఫిరాయింపులపై 'సుప్రీం' తీర్పును స్వాగతిస్తాం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



తొవ్వ ప్రతినిధి : బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపైదాఖలైన పిటిషన్పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్రావు పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాల యంలో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. స్పీకర్ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారు.మాలేగావ్ పేలుళ్ల కేసులో కుట్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు నిందితులను ముంబైలోని ఎన్ఐఏ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడం హర్షణీయమన్నారు. అప్పట్లో దేశభద్రత, మతసామరస్యాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన జనహిత పాదయాత్ర జనం కోసమా? ప్రజలను మోసం చేయడమా? అన్నది స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# జంపింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్.. టెన్షన్!

## సుప్రీంకోర్టు తాజా తీర్పుతో క్లారిటీ

### ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే గెలుస్తామా? స్థానిక కాంగ్రెస్ నేతలు సహకరిస్తారా?

## తమ భవిష్యత్ పై సీఎంతో మాట్లాడే యత్నం

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 31:**



ఇంతకాలం ప్రశాంతంగా ఉన్న బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో గుబులు పట్టుకుంది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వారిలో టెన్షన్ మొదలైంది. అనర్హత పిటిషన్ పై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుం టారోనని ఆందోళన చెందుతున్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన డిస్ క్వాలిఫికేషన్ పిటిషన్ పై అక్టోబర్ చివరి నాటికి నిర్ణయం తీసుకోవాలని గురువారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తర్వాత వారిలో దిగులు మొదలైం దనే ప్రచారం జరుగుతున్నది. 2024 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచిగెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఇచ్చిన పిటిషన్ పై స్పీకర్ సదరు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. ఆ ఎమ్మెల్యేలు అందుకు లిఖితపూ ర్వంకగా వివరణ కూడా ఇచ్చారు. కానీ ఇరుపక్షాలను పిలిచి స్పీకర్ విచారణ ప్రక్రియ మాత్రం మొదలుపెట్ట లేదు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలోనైనా స్పీకర్ వెంటనే విచారణ మొదలుపెడతారా? లేదా?
అన్నది ఆసక్తి నెలకొన్నది.

**టెన్షన్..టెన్షన్!**

**స్పీకర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ**

స్పీకర్ నిర్ణయంపైనే..
సుప్రీం తీర్పు తరువాత స్పీకర్ వెంటనే విచారణ ప్రక్రియ ప్రారంభించి, అక్టోబర్ చివరిలోపు తమపై వేటు వేస్తారేమోనని పార్టీ మారిన ఎమ్మెల్యేలు టెన్షన్ లో ఉన్నారు. ఒకవేళ స్పీకర్ తమకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటే తమ పరిస్థితి ఏమిటి? ఉపఎన్నికలు మళ్లీ గెలుస్తామా? అందుకు స్థానిక కాంగ్రెస్ నేతలు సహకరిస్తారా? అని ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలాఉం డగా, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మరుసటి రోజు నుంచే ఫిరాయింపు ఎమ్మెల్యేలు, స్థానిక కాంగ్రెస్ లీడర్ల మధ్య వర్గపోరు కొనసాగుతున్నది. ఇరువురి మధ్య సయోధ్య కుదుర్చేందుకు జిల్లా ఇన్ చార్జి మంత్రులు తీవ్రంగా కృషి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ పరి స్థితుల్లో ఒక ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ లీడర్లు.. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సహకరించడం అంత ఈజీ కాదని తెలుస్తున్నది. సీఎం ఏమంటారో? బీఆర్ఎస్ టికెట్ పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కానీ వారిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాత్రం పార్టీ ఫిరాయించినట్లు బలమైన ఆధారాలు ఉన్నట్లు తెలుస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో దానం కాంగ్రెస్ టికెట్ పై ఎంపీగా పోటీచేశారు. కాగా, కడియం శ్రీహరి.. తన కూతురు కావ్య తరఫున ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పలు సభల్లో పాల్గొన్నారు. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపై మాత్రం చర్యలు తీసుకునేందుకు కావాల్సిన సాక్ష్యాలు ఉన్నాయని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాము ఏం చేయాలనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లా డేందుకు సదరు ఎమ్మెల్యేలు యత్నిస్తున్నారు. ఇప్పటికే ఆయన అపాయింట్ మెంట్ కోరినట్లు తెలిసింది.

# సీబీఐ అధికారుల పేరుతో వృద్ధురాలి కి బెదిరింపు

## .50లక్షలను కాజేసిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేటుగాళ్లు



తొవ్వ ప్రతినిధి ,జులై 31:

సీబీఐ అధికారుల పేరుతో ఓ వృద్ధురాలిని వాట్సాప్ కాల్ ద్వారా బెదిరించి రూ.50లక్షలను కాజేసిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురిని తూత్తుకుడి సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాల్లోకి వెళ్తే... తూత్తుకుడి జిల్లాకు చెందిన ఓ వృద్ధురాలితో ఇటీవల వాట్సాప్ కాల్‌లో సీబీఐ అధికారులమంటూ ముగ్గురు వ్యక్తులు మాట్లాడారు. వృద్ధురాలి పేరిట ముంబయిలో ఓ బ్యాంకు ఖాతా ఉందని, దాని నుంచి మానవ అక్రమరవాణా కేసులో రూ.2 కోట్లు నగదు లావాదేవీలు జరగడంతో ఆమెపై కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో అరెస్టు చేయకుండా ఉండాలంటే రూ.50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భయాందోళనకు గురైన ఆమె నగదును వారు

# ఆరోగ్య వైద్య శిబిరం




తొవ్వ, దంతాలపల్లి. జులై. 31
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశానుసారము ఉచిత ఆరోగ్య వైద్య శిబిరము కుమ్మరి కుంట్ల ఉప కేంద్రములోని ,గ్రామపంచాయతీ వేములపల్లి లో ఏర్పాటు చేయనైనది. ఆరోగ్య వైద్య శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ భీమా నాయక్ మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో త్రాగే నీరు తినే ఆహార పదార్థాలు ఇంటి నివాసము చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉండాలని ప్రజలకు తెలియజేయడం జరిగినది, వైద్య శిబిరములో 102 మందికి ఉచితంగా బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు, ఈ ఆరోగ్య వైద్య శిబిరంలో సూపర్వైజర్ బీమా నాయక్, %మీనా% మహేశ్వరి, సిస్టర్ అనూష ఆశాలు సుజాత స్వర్ణలత, స్వరూప పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ సారు... తనిఖీలతో మారదు.. ఉద్యోగుల తీరు.

### కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చెప్పిన మారని పరిసరాల తీరు...

**చర్యలు తీసుకుంటేనే నెల్లికుదురు ఆస్పత్రిలో అవుతాయి వైద్య సేవలు మెరుగు**








తొవ్వ, నెల్లికుదురు, జూలై 31
చెవిటి వారి చెవిలో శంఖం ఊదిన శూన్యం అనే సామెత లాగా తయారయింది మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగుల వైద్య సేవలపని తీరు. వివరాల్లోకి వెళితే మండలంలోని 36 గ్రామాలకు పరిసర తండాలకు ప్రధాన దిక్కుగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్న ప్రజలకు 24 గంటలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వైద్యులు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాలు సైతం బుట్ట దాఖలు చేయడంతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, రోగులకు కనీస వసతులు ఆస్పత్రిలో కల్పించాలని పలుమార్లు జిల్లాఉన్నతాధికారుల తనిఖీల్లో వైద్యులకు ఉద్యోగులకు సూచించినప్పటికీ నేటికీ అలాంటివేవీ కల్పించకుండా నామమాత్రంగా సేవలందిస్తూ వెళ్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ఆసుపత్రి అభివృద్ధి నిధులు 3 లక్షల రూపాయలు వచ్చినప్పటికీ ఏ మేరకు ఖర్చు చేస్తున్నారో కూడా తెలియని దుస్థితి ఆసుపత్రిలో నెలకొంది. ఇంత జరుగుతున్న జిల్లా వైద్యాధికారి ఉద్యోగులను వెనకేసుకు రావడం వెనక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. తనిఖీలు ఎన్నిసార్లు చేసినా ప్రయోజనం లేకపోవడం జరుగుతుందని ఇప్పటికైనా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తో పాటు కమిషనర్ ను కోరుతున్నారు. లేనట్లయితే ప్రజలతో కలిసి ఆందోళనలు చేపట్టడం ఖాయమని ప్రజాసంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## కాంగ్రెస్ పాలనలో సోమనాథ కళా క్షేత్రం కళావిహీనం..

**పశువుల కొట్టంగా నిలిచిన సోమనాథ కవి స్మృతి వనం**

**పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమనాథ కవి స్మృతి వనాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ శ్రేణులు.!**

**తొవ్వ , పాలకుర్తి ప్రతినిధి ,జులై 31:**
తెలుగు మాండలిక బాషా కవి పితామహుడు దైవ సమారాధ కవి చక్రవర్తి పాల్కురికి సోమనాథ కవి స్మృతి వనం దుర్భరమైన పరిస్థితిలో ఉందని గత ప్రభుత్వంలో నేటి సమాజానికి సోమనాథ కళా క్షేత్రం స్ఫూర్తి కలిగించే రీతిలో నిర్మాణం చేస్తే నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పాలకుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్






అన్నారు గురువారం మండలా బి ఆరేస్ శ్రేణులతో కలిసి సందర్శించి,కళాక్షేత్రం చీపుర్లతో శుభ్రం చేసి సోమనాథ కవి విగ్రహానికి పాలతో క్షీరాభిషేకం చేశారు ఈ సందర్భంగా నాటి ప్రభుత్వంలో ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపాలకుర్తి అభివృద్ధే ధ్యేయంగా కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి టూరిజం హబ్ గా తీర్చిదిద్దరాన్నరు అలాంటి పుణ్యక్షేత్రమైనటువంటి సోమనాథ కళాక్షేత్రం వద్ద అసాంఘిక (మద్యం ,ధూమపానాలు) కార్యక్రమాలు చేస్తూ కిటికీలను,డోర్లను ధ్వంసం చేయడం ఏంటని.ప్రశ్నించారు ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకొని ఆ కళాక్షేత్రానికి పూర్వ వైభవం తీసుకురావాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల మాజీఎంపిపి నల్ల నాగిరెడ్డి ఎఫ్ ఏ సి బ్యాంకు చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డిపార్టీ మండల ప్రధాన కార్యదర్శిమాచర్ల ఎల్లయ్య,కారుపోతుల వేణు బానోత్ మహేందర్ నాయక్ దొంత మల్ల గణేష్ లకావత్ వెంకట్ నాయక్ యాకుబ్ నాయక్ కోల నారాయణ సురేష్ నాయక్ మామిండ్ల శోభన్ బాబు రాజేంద్ర చారి ఉప్పుల సాయి రాజ మహమ్మద్ శ్రవణ్

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు, నూతన భవన ప్రారంభం




తొవ్వ, దంతాలపల్లి. జులై. 31
ప్రస్తుతం సూర్యాపేట హైవే లో ఉన్న దంతాలపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ను వరంగల్ హైవే కు మార్చడం జరిగింది. వరంగల్ రీజినల్ మేనేజర్ (ఏజీఎం) %ఠూా% చైతన్య కుమార్ నూతన భవనాన్ని ప్రారంభిస్తూ ఖాతాదారులకు, బ్యాంకు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. డిపాజిటర్లు అధిక వడ్డీ రేటు ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా, రుణగ్రహీతలు బ్యాంకులో ఉన్న వివిధ సదుపాయాలను వినియోగించుకొని సక్రమంగా చెల్లించుకోవాల్సిందిగా సూచించారు.

## ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



తొవ్వ ,ప్రతినిధి ,జులై 31:
అల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవ మహాసభల పోస్టర్ ను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చేతులమీదుగా అవిష్కరించారు . ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. సమాజంలో ఎరుకల వర్గాల హక్కుల కోసం చేస్తున్న పోరాటాలను, ఉద్యమాలను గుర్తించిన ఎమ్మెల్యే , పోరాట సమితి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో అన్ని వర్గాలు సమాన హక్కులు పొందాలని ఎరుకల వర్గం అభివృద్ధికి, హక్కుల సాధనకు అలౌకికంగా పనిచేస్తున్న ఈ పోరాట సమితి గత 29 ఏళ్లుగా తీసుకుంటున్న కృషి ప్రశంసనీయమైనదన్నారు మీ అభివృద్ధి కి ప్రభుత్వం మద్దతు ఉంటుంది అని పేర్కొన్నారు..ఆగస్టు నెలలో 29వ ఆవిర్భావ దినోత్సవ మహాసభలను ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఈ సభల ద్వారా ఎరుకల సామాజిక, ఆర్థిక సమస్యలపై చర్చ జరిపి ప్రభుత్వానికి వినతులు సమర్పిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మహిళా ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సకల జీవకోటి మనుగడ ..ప్రాణాధారం మొక్కలే

### కామారెడ్డి గూడెం లో ఘనంగా వనమహోత్సవం

**తొవ్వ ,ప్రతినిధి,జులై 31:**
సకల జీవకోటి మనుగడ మొక్కలతో మమేకమై ఉందని ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి గూడెం లో ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ , జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై మొక్కలు నాటారు ..ఈ సందర్భంగా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, గ్రామస్తులు పాల్గొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడం మనందరి బాధ్యత. అని ప్రతి ఒక్కరూ కచ్చితంగా మొక్కలు నాటే దీక్ష పునాలన్నారు . పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి కూడా ఇది ఎంతో మేలైనదిగా నిలుస్తుందని . గ్రామీణ ప్రాంతాల్లో చెట్లే శ్వాసగా మారాలి" అని అన్నారు. వనమహోత్సవం ఒక కార్యక్రమంగా కాకుండా, ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగంగా మారాలి.పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ, డీపీవో, ఎమ్మార్వో, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## మరిపెడ తహసీల్ కార్యాలయంలో ఉద్యోగుల చేతివాటం ...

### అధికారుల సందర్శనతో ఉద్యోగుల భయాందోళన

### యూడీసీకి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు గుసగుసలు

**తొవ్వ ప్రతినిధి ,జులై 31**
ఉద్యోగులు పారదర్శకత తో పనిచేయాలని జవాబుదారీతనం కలిగి ఉండాలని ఓ పక్క ప్రభుత్వం అవినీతిరహిత పాలనా కోసం పోరాడుతూ అనేక కార్యక్రమాలు పథకాలు ప్రజలకు అందించాలని ప్రయతిస్తుంటే కొంతమంది ఉద్యోగులు చేతివాటం తో వ్యవస్థ అంతో అవినీతి మాయం గా మారిపోయింది మరిపెడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యాన్ని వరుసగా కలెక్టర్, అదనపు కలెక్టర్ సందర్శనతో అసలు ఏం జరుగుతుందని ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల ఓ కింద స్థాయి ఉద్యోగి (యూడీసీ) విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో పాటు.. తోటి ఉద్యోగుల వేతనాలు చేసి ఖజానా శాఖ కు పంపడానికి చేతివాటం ప్రదర్శిస్తుందని సదరు ఉద్యో గిపై తహసీల్దార్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా మండల తహసీల్దార్ కూడా భూ భారతి రిజిస్ట్రేషన్లో కొందరు ఉద్యోగుల సహకారంతో అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారని, ఐదుగురు ఉద్యోగులపై యూడీసీ కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అనంతరం పెండిం గ్ పనులన్నీ పక్కకు పెట్టి చెప్పా పెట్టకుండా యూడీసీ కార్యాలయం నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తుంది ఈ క్రమంలోనే వరుసగా ఉన్నతాధికారు లు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఏం జరిగిందనే కోణంలో ఆరా తీస్తున్నట్టు సమాచారం. గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ సందర్శించి సదరు యూడీసీకి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు రైతులు, ప్రజల సమస్యలు పరిష్కారించాల్సిన తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది జబువాబుదారీతనం తో పనిచేయకుండా దోచుకోవడమే పరిపాటి గా మారి ఒకరిపై మరొకరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకోవడం ఏమిటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.




## ఘనంగా స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

**ప్రజా ప్రభుత్వంలో మహిళలను ప్రాధాన్యత**
**ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**



**తొవ్వ మహబూబాబాద్ జులై 31:**
ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ వారి ఆర్థిక సాధికారత కోసం ముందుకు సాగుతున్నామని మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్యా మురళి నాయక్ అన్నారు , గురువారం మున్సిపాలిటీ అనుబంధ సంస్థ మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన) సంస్థ ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ . .. దివంగత ముఖ్యమంతి వైఎస్ రాజశేఖరరెడ్డి డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి, మహిళాఆర్థిక సాధికారతకు కృషి చేశారున్నారు. సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరునే ఉన్నాయని, వారికి సముచిత స్థానం కల్పించడం కోసం ప్రభుత్వంపాటుపడుతుందన్నారు.రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలు మహిళా అభ్యున్నతే కె వుంటాయని మహిళలు కోటీశ్వరులును చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషర్ రాజేశ్వర్, మెప్మా డీఎంసీ విజయ ,శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, పర్యావర ణ అధికారి క్రాంతి, నాయకులు దిలీప్, ఎడ్ల రమేష్, ఖలీల్, నారాయణ, లక్ష్మినారాయణ, రాజు, గిరిధర్ గుప్తా పాల్గొన్నారు.

## సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు

**తొవ్వ భద్రాద్రి కొత్తగూడెం**
సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు తీరును సమీక్షించేందుకు సహచర కమిషనర్లు పి.వి.శ్రీనివాసరావు, దేశాల భూపాల్తో కలిసి భద్రాద్రి జిల్లాలోని కలెక్టరేట్ ను గురువారం సందర్శించారు . వీరికి కలెక్టర్ జితేశ్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ , శిక్షణ కలెక్టర్ సౌరభ శర్మ స్వాగతం పలి కారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడారు. సమాచారం హక్కు చట్టంపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈఓ నాగ లక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, తదితరులు పాల్గొన్నా

## లక్ష్మీదేవిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థుల్లో పలువురికి అస్వస్థత

**తొవ్వ ప్రతినిధి ,జులై 31:**
లక్ష్మీదేవిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పలువురు విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కళాశాల నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం.. జ్వరం వస్తోందని ప్రిన్సిపల్ అన్వేష్ జులై 28న పది మంది విద్యార్థులు తెలిపారు. ప్రిన్సిపల్ వీరికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేయించారు. మరో పది మంది విద్యార్థులు జ్వరం వచ్చిందని జులై 29న చెప్పటంతో జగన్నాథపురం పీహెచ్సీ వైద్యాధికారిని పిలిపించి వైద్యపరీక్షలు చేయించి ఔషధాలు అందించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైనట్లు కలెక్టర్, డీఎంహెచ్ దృష్టికి ప్రిన్సిపల్ తీసుకెళ్లారు. కలెక్టర్ సూచనతో జగ న్నాథపురం పీహెచ్సీ వైద్యాధికారి రాజు, ఆర్బీఎస్కే టీం వైద్యాధికారి శ్రీని వాసరెడ్డి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది కళాశాలలో 23 మంది విద్యార్థులకు బుధ వారం వైద్యపరీక్షలు చేసి ఔషధాలు అందించారు. జ్వర లక్షణాలతో బాధప డుతున్న మరో ఐదుగురు విద్యార్థులకు గురువారం వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా నివేదికల్లో నెగిటివ్ గా వచ్చిందని ప్రిన్సిపల్ తెలిపారు.